



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న శ్రామిక మహిళా సంఘం నాయకులు


ఇళ్లివ్వకుండానే ఇఎంఐ కట్

- తాళాలు ఇవ్వకుండానే కోత - ఆందోళనలో టిడ్కో లబ్ధిదారులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఇళ్లు ఇవ్వకుండానే రుణానికి సంబంధించిన ఇఎంఐను కట్ చేస్తున్నారు. తాళాలు హ్యాండ్ ఓవర్ చేయకుండానే ఇఎంఐ కోత విధిస్తుండటంతో టిడ్కో లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. దీనిపై పలువురు స్పందనలోనూ ఫిర్యాదు చేస్తున్నారు...

పేదలకు ఇళ్లు ఇవ్వాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం నిర్మించిన గృహాలకు ఈ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం మొదలు పెట్టారు. అయితే ఇంటి తాళాలు చేతికి ఇవ్వకుండానే రుణానికి సంబంధించిన ఇఎంఐ మొత్తం లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలో కట్ చేస్తుండటంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జగన్నాథగట్టు వద్ద పది వేల టిడ్కో గృహాలను నిర్మించారు. వీటిలో ఇప్పటి వరకూ 5176 మందికి రిజిస్ట్రేషన్ పూర్తి అయింది. 300 చదరపు అడుగుల ఇళ్లకు సంబంధించి 3888 ఇళ్లు ఉండగా 3778 మందికి రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. 365 చదరపు అడుగుల ఇళ్లకు సంబంధించి 1904 ఇళ్లు ఉండగా 524 ఇళ్లుమాత్రమే రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. 430 అడుగుల ఇళ్లకు సంబంధించి 4208 ఇళ్లు ఉండగా 874 మందికే రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన మొత్తం ఇళ్లలో 1021 మందికి లోన్ మార్టిగేజ్ ప్రక్రియ చేపట్టారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసినా తాళాలు అందివ్వడంలో అధికారులు జాప్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇప్పటి వరకూ 1025 మందికే ఇళ్ల తాళాలను హ్యాండ్ ఓవర్ చేశారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యి లబ్ధిదారులకు ఇంటి తాళాలు ఇవ్వకుండానే కొన్ని బ్యాంకులు ఇంటి కోసం తీసుకున్న రుణానికి సంబంధించిన ఇఎంఐ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో కోత విధిస్తున్నారు. ప్రధానంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, ఎస్‌బిఐలలో రుణాలు తీసుకున్న లబ్ధిదారులకు ఇలా కోత విధిస్తున్నారు. రుణ ఇఎంఐతో పాటు వడ్డీని కలిపి కట్ చేస్తున్నారు. ఇలా కొంత మంది లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి నెలా రూ.1635 నుంచి రూ.1800 వరకూ కోత విధిస్తున్నారు. ఇళ్లు ఇవ్వకుండానే రుణ ఇఎంఐ కట్ చేయడంపై లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లుఇవ్వకముందే రుణానికి సంబంధించిన ఇఎంఐ కట్ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఐఎంఐ కట్ అవుతుందని భయపడి కొంత మంది లబ్ధిదారులు తమ ఖాతాల్లో డబ్బులు వేసుకోవడమే మానేశారు. దీనిపై పలువురు లబ్ధిదారులు మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.



లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటి కేటాయింపు పత్రం

ఉచితంగా లబ్ధిదారులకు ఇవ్వాలి



రాష్ట్రంలో లబ్ధిదారులందరూ నాలుగేళ్ల నుంచి విమర్శలు చేస్తున్నా ఈ ప్రభుత్వం స్పందించడం లేదు. రంగులు వేసుకోవడంలో ఉన్న శ్రద్ధ ఇళ్లను ఇవ్వడంలో లేదు. ఇళ్లుఇవ్వకుండానే లోన్ ఇఎంఐ కట్ చేయడం దారుణం. ప్రభుత్వమే వడ్డీ మొత్తాన్ని భరించాలి. టిడ్కో ఇళ్లను ఉచితంగా లబ్ధిదారులకు ఇవ్వాలి.

- ఇ.పుల్లారెడ్డి, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు.

కొందరికి వెనక్కి ఇప్పించాం



ఇళ్లు హ్యాండ్ ఓవర్ చేయకుండానే కొన్ని బ్యాంకులు లోన్‌కు సంబంధించిన ఐఎంఐ కట్ చేస్తున్న విషయం వాస్తవమే. ఈ విషయాన్ని పలువురు లబ్ధిదారులు స్పందనలో మా దృష్టికి తీసుకొచ్చారు. వారికి ఆ బ్యాంకులతో మాట్లాడి కట్ అయిన మొత్తాన్ని వెనక్కి ఇప్పించాం. ఇంకా ఎవరైనా ఐఎంఐ కట్ అయినట్లు మా దృష్టికి తీసుకొస్తే తగిన చర్యలు తీసుకుంటాం.

- ఎ.భార్గవ్ తేజ, కర్నూలు మున్సిపల్ కమిషనర్.

రవితేజ, ఫిరోజ్ ఖాన్‌పై

కేసు నమోదు చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో సెక్యూరిటీ గార్డ్ పద్మావతి ఆత్మహత్యకు కారకులైన ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ సూపర్వైజర్లు రవితేజ ఫిరోజ్‌ఖాన్‌పై కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ, 5వ నగర కమిటీ ఆధ్వర్యంలో ఐద్వా నగర నాయకురాలు వేణమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఎండి.అంజిబాబు, ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి మారేళ్ల విజయ రామాంజనేయులు మాట్లాడారు. ఎక్స్‌ఫర్ట్ ఏజెన్సీ ఎస్‌ఐల వేధింపులు తాళలేక ఆత్మహత్యకు ప్రయత్నించి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది బయటపడిందని అన్నారు. గతంలో చాలా మంది మహిళా సెక్యూరిటీ గార్డ్స్ ను శారీరకంగా లొంగదీసు కోవడానికి మానసికంగా వేధింపులకు గురిచేశారన్నారు. తమకు లొంగని వారిని, వారి భర్తలకు అనుమానం కలిగించే విధంగా లేని తప్పులను ఆపాదించి ఏజెన్సీ, అధికారుల నుండి వారిని డ్యూటీ నుండి తొలగించె విధంగా చేస్తున్నారన్నారు. రవితేజ, ఫిరోజ్ ఖాన్‌లకు కొంతమంది హాస్పిటల్ అధికారులు, ఎక్స్ పర్ట్ ఏజెన్సీ ఎండి కరీముల్లా ఎక్కువ చనువుగా ఉన్నందున ఎంతోమంది సెక్యూరిటీ గాడ్స్‌ను అక్రమంగా విధుల నుండి తొలగిస్తున్నారని అన్నారు. వారి స్థానంలో రూ.లక్షల లంచం తీసుకుని కొత్తవారిని డ్యూటీలోనికి రిక్రూట్మెంట్ చేసుకుంటున్నారని తెలిపారు. ఏజెన్సీ ఎస్‌ఐ ల ద్వారా మహిళా సెక్యూరిటీ గార్డ్స్‌కు కలుగుతున్న ఇబ్బందులను, ఎదురవుతున్న సమస్యలను ఏజెన్సీ ఎండితో పాటు హాస్పిటల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఏజెన్సీ ఎస్‌ఐ రవితేజ పైన రెండు క్రిమినల్ కేసులు ఉన్నా పోలీసుల నుండి ఆయనపై ఏ కేసులు లేవని నకిలీ (ఎన్‌ఓసి) పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ తెచ్చుకున్నారన్నారు. ఎక్స్‌పర్ట్ ఏజెన్సీలో పనిచేయడానికి ఎటువంటి క్రిమినల్ కేసులు లేని వారు ఉండాలని చెప్పి చిన్న చిన్న కేసులు ఉన్నా పేద సెక్యూరిటీ గార్డ్స్‌ను తొలగించిన ఎక్స్‌పర్ట్ ఎండి కరీముల్లా రవితేజ ది పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ నకిలీది అని తెలిసినా డ్యూటీలో కొనసాగిస్తున్నారని అన్నారు. అటువంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిరుపేదలైన సెక్యూరిటీ గార్డులను తొలగించడం ఎంతవరకు సమంజసమన్నారు. బాధితురాలికి న్యాయం చేయడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు డి కుమార్, ఐద్వా నగర నాయకులు అమినాబి, విజయలక్ష్మి,రేష్మ, శ్రామిక మహిళలు మహిళలు పాల్గొన్నారు.

విజ్ఞాన సంపదకు నిలయాలు గ్రంథాలయాలు

- వారోత్సవాల ముగింపులో కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

విజ్ఞాన సంపదకు నిలయాలు గ్రంథాలయాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి, యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన కోసం కష్టపడి చదవాలని సూచించారు. జాతీయోద్యమంలో గ్రంథాలయాలు ప్రముఖపాత్ర పోషించాయని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తానని వెల్లడించారు. చైర్మన్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో ప్రజలకు గ్రంథాలయ సేవలు అందించాలన్న సంకల్పంతో డిజిటల్ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి వచ్చి నచ్చిన పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. వైసిపి సీనియర్ నాయకులు తెర్నేకల్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ మండలి జిల్లా చైర్మన్ బెల్లం. మహేశ్వర రెడ్డి , మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ యూనుస్ బాషా, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దేవ పూజధనుంజయ ఆచారి, గ్రంథాలయ ఇంచార్జీ కార్యదర్శి పెద్దక్క, లైబ్రేరియన్ గోవిందరెడ్డి, బాషా, నసీమా బి, పద్మావతి, చెంద్రమ్మ, మద్దిలేటి, గోవిందరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

డిసెంబర్ 8 నుంచి అంగన్వాడీలు సమ్మె

- ఐసిడిఎస్ పిడికి నోటీస్ అందజేత

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అలసత్వం వహించడం పట్ల డిసెంబర్ 8వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నేతలు నిర్మల, లలిత పేర్కొన్నారు. సోమవారం ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. నిర్మల, ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, లేదంటే ప్రక్క రాష్ట్రమైన తెలంగాణ ఇస్తున్నట్లుగాను దానిపైన రూ.1000 అదనంగా ఇవ్వాలని కోరారు. అధికారంలోకి రాకముందు తెలంగాణ కంటే అదనంగా ఒక వెయ్యి పెంచి ఇస్తానని చెప్పిన జగన్ నాలుగేళ్లు దాటినా ఇప్పటివరకు పెంచలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని ఇవ్వాలని కోరారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు. అంతకుముందు కర్నూలు అర్బన్ సిడిపిఒ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బాలదుర్గమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రుక్మిణి, టిఎస్ విజయ నాగమణి, లలితమ్మ తదితరులు కలిసి అందజేసినట్లు వారు తెలిపారు.

కోడుమూరులో ఒక రోజు దీక్ష

కోడుమూరు: అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇతర సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 8 నుండి నిరవేదిక సమ్మె చేపడుతున్నట్లు అంగన్వాడి వర్కర్స్ అనిల్ , యూనియన్ జిల్లా అధ్యక్షులు రేణుక, ప్రాజెక్టు కార్యదర్శి విజయభారతి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జె.మోహన్, మండల కార్యదర్శి జిపి ఈరన్నలు తెలిపారు. కోడుమూరులోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కోడుమూరు, గూడూరు,బెలగల్, కర్నూల్ మండలాల్లోని అంగన్వాడి వర్కర్లతో ఒకరోజు దీక్ష కార్యక్రమం చేపట్టారు. జరిగింది.

ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన

పత్తికొండ: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలోపత్తికొండ సిడిపిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, వెంకటేశ్వర్లు రెడ్డి, కాశీ విశ్వనాథ అంగనవాడి యూనియన్ నాయకురాళ్లు కాంతమ్మ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.ఐదు లక్షలకు పెంచాలని, పెన్షన్స్ సౌకర్యం చివరి జీతంలో రూ.50 శాతం ఇవ్వాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలన్నారు. అంగన్వాడీ వర్కర్లు నాయకులు పాల్గొన్నారు



ఐసిడిఎస్ పీడీకి వినతిపత్రం అందజేస్తున్న నిర్మల, లలిత, అంజిబాబు



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

బిజెపిని అనుసరించే వైసిపి, టిడిపి, జనసేన విధానాలు మారాలి

ప్రజాశక్తి కర్నూలు కార్పొరేషన్

బిజెపిని అనుసరించే వైసిపి, టిడిపి, జనసేన విధానాలు మారాలని, రాష్ట్ర ప్రయోజనాలకు దెబ్బతీసే బిజెపిని అనుసరించే పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, కె.ప్రభాకర్‌రెడ్డి సూచించారు. కర్నూలు సుందరయ్య భవన్‌లో కర్నూలు న్యూ సిటీ కమిటీ సిపిఎం కార్యకర్తల విస్తృత సమావేశం సోమవారం సిహెచ్.సాయిబాబా అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె .ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, రాష్ట్రకమిటీ సభ్యులు పి.నిర్మల, నగర కార్యదర్శి టి.రాముడు, నగర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.సుధాకరప్ప, ఆర్.నరసింహులు హాజరయ్యారు. ప్రభాకర్‌రెడ్డి, గౌస్‌దేశాయి మాట్లాడుడూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని ద్రోహం చేసిన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ విధానాలను రాష్ట్రంలో అధికార పార్టీ ,ప్రతిపక్ష పార్టీలు భుజాన మోస్తున్నాయని విమర్శించారు .రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికార పార్టీకి , ప్రతిపక్ష పార్టీలకు పట్టడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తామన్న విభజన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించే ధైర్యం ఈ పార్టీలకు లేదని అన్నారు. బిజెపి దయతో ఎట్లాగైనా మళ్లీ అధికారంలోకి రావాలని, బిజెపి ప్రభుత్వం ఏమి చేసినా ఈ పార్టీలు వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. 2020 విద్యుత్ సవరణ చట్టం తెచ్చి ప్రజలపై మోయలేని విద్యుత్ వారాలు మోపినా, పెట్రోలు, డీజీలు, వంట గ్యాస్ ధరలు, నిత్యవసర వస్తువుల ధరలు పెంచినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తున్న వారిని ఆపే ధైర్యం చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా గ్రహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర సమాగ్రాభివృద్ధిపై దృష్టిపెట్టాలని అన్నారు. సిపిఎం పార్టీ నగర నాయకులు కె.అరుణ, బి,రాధాకృష్ణ , ఎస్.మొహమ్మద్ రఫీ, జి. ఏసు, వి.శంకర్ , సి.శేషాద్రి, హుస్సేన్‌బాష, జమ్మన్న, బి.రామకృష్ణ, ఎం.బాస్కర్, జనార్ధన్, లక్ష్మయ్య, సుజాత, బాలలక్ష్మి, కుమారి, పాల్గొన్నారు.



గోవా ముఖ్యమంత్రిలో జ్ఞాపికను అందుకుంటున్న జివిఎం మోహన్‌కుమార్

జి.పుల్లయ్యకు ఎఐసిటిఇ అవార్డుల పంట

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఎఐసిటిఇ ఎడ్యు స్కిల్స్ కనెక్ట్ –2023 అవార్డ్స్ పలు విభాగాల్లో జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలకు 19 అవార్డులు దక్కాయని గోవా ముఖ్యమంత్రి ప్రదీప్ సావంత్ ఎఐసిటిఇ చైర్మన్ టిజి సీతారాం చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. అవార్డులలో బెస్ట్ పెర్ఫార్మింగ్ ఇనిస్టిట్యూట్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ , బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు డాక్టర్ సి.శ్రీనివాసరావుకు దక్కాయి. అదేవిధంగా హాల్ ఆఫ్ ఫేమ్ అనే అవార్డు కూడా జి.పుల్లయ్య కళాశాలకు దక్కింది. అవార్డులలో ఎక్కువ అవార్డులు దక్కించుకున్న కళాశాలకు హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డును అందిస్తారు. ఈ అవార్డును రవీంద్రా విద్య సంస్థల చైర్మన్ జివి ఎం.మోహన్ కుమార్ గోవా ముఖ్యమంత్రి ప్రదీప్ సావంత్ చేతులమీదుగా అందుకున్నారు. ఇందులో భాగంగా జి.పుల్లయ్య కళాశాలకు 19 అవార్డులు దక్కించుకున్నందుకు చైర్మన్ జివిఎం మోహన్ కుమార్ ను అభినందించారు. విద్యార్థిలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను జి.పులయ్య కళాశాల చేపడుతున్నందుకు వారిని అభినందించారు.



వినతులు స్వీకరిస్తున్న పోలీసు అధికారులు

స్పందనకు 108 ఫిర్యాదులు

ప్రజాశక్తి-కర్నూలుక్రైం: కర్నూలు ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్‌పి జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ టి.సర్కార్ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 108 ఫిర్యాదులు అందాయి. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 108 ఫిర్యాదులు వచ్చాయి. స్పందనకు వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ టి.సర్కార్ హామీ ఇచ్చారు. ఈ స్పందన కార్యక్రమంలో డిఎస్‌పి నాగభూషణం, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

చంద్రబాబు ఆశయాలను అడ్డుకోలేరు : టిడిపి



పసుపలలో స్వీట్లు పంపిణీ చేస్తున్న యువనేతదస్తగిరి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పన్నినా చంద్రబాబు నాయుడు ఆశయాలను ఎవరు అడ్డుకోలేరని కోడుమూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకులు బొగ్గుల దస్తగిరి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు మండలం పసుపుల గ్రామంలో భారీ ఎత్తున బాణ సంచాను పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.కర్నూలు మండల మైనార్టీ నాయకులు మాబాష, వార్డు మెంబరు మగ్బుల్‌బాష, గ్రామ కమిటీ నాయకులు మా బాష, కరీం బాషా, సలువన్న, గోపాల్, పెద్ద చాంద్బాషా, కమ్మరి నాగయ్య, సమీరా, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

కడిగిన ముత్యం చంద్రబాబు

రాష్ట్ర ప్రభుత్వం అవినీతి మరకలు అంటించేందుకు ఎన్ని కుయుక్తులు పన్నినా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని పంచలింగాల టిడిపి సీనియర్ నాయకులు జి.కృష్ణ యాదవ్ అన్నారు. పంచలింగాల గ్రామంలో ఎంపిటిసి కురువ నాగరాజుతో కలసి సంబరాలు నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు బాణాసంచాను కాల్చి, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. కృష్ణ యాదవ్ మాట్లాడుతూ వైసిపి ఓటమి భయంతోనే చంద్రబాబు నాయుడుపై కుట్రలు పన్ని కేసులు పెట్టారన్నారు.టిడిపి సీనియర్ నాయకులు కృపాదానం, నీటి సంఘాల అధ్యక్షులు సోమశేఖర్ నాయుడు, డీకే కృష్ణారెడ్డి, తిమ్మప్ప, యాదవ్, సంజీవ్, రఫీ పాల్గొన్నారు.



పంచలింగాలలో మాట్లాడుతున్న కృష్ణయాదవ్

గూడూరు: గూడూరు నగర పంచాయతీ పాత బస్టాండ్ సర్కిల్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ స్కాం కేసులో రాష్ట్ర హై కోర్టు సోమవారం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా కర్నూలు జిల్లా టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వారి అనుచరులు, టిడిపి నాయకులు బస్టాండ్ సర్కిల్లో భారీ బాణాసంచా పేల్చి మిఠాయి తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ కె.రామాంజనేయులు, కౌన్సిలర్లు మల్లాపు బుడ్డంగలి ,కోడుమూరు షాషావలి, మాజీ కౌన్సిలర్లు అడివేప్ప, పి.మధు,పెద్ద చాంద్, బి.పౌలు, విజయ్, గౌండ కుమార్, దాసు, చిరంజీవి, రంగస్వామి, మధు,సంజీవయ్య పాల్గొన్నారు.



గూడూరులో టిడిపి సంబరాలు

అయోడిన్ ఉప్పుపై అవగాహన అవసరం

ఆర్‌బిఎస్‌కె అధికారిని హేమలత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : ప్రతి ఒక్కరూ అయోడిన్ ఉప్పుపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్రీయ బాలస్వాస్య కార్యక్రమాధికారిని హేమలత అన్నారు. ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తడకనపల్లె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ ఉప్పుపై అవగాహన కల్పించి నారు. హేమలత మాట్లాడుతూ అయోడిన్ లోపం వలన మను షుల్లో అనేక రకాల మార్పులు వస్తాయని, వీటీని అధిగ మించాలంటే మీరు వాడే ఉప్పులో అయోడిన్ సరైన శాతంలో ఉందా లేదా అన్న విషయాలని ఎలా తెలుసుకోవాలి అన్న విషయంపై అవగాహన కల్పించినారు. అయోడిన్‌ను సరైన మోతాదులో తీసుకోవాలని, లేకుంటే పిల్లల్లో మానసిక వృద్ధి మనో వికాసం లోపిస్తుందని అన్నారు. బుద్ధిమాంద్యం కలిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఎదిగే పిల్లలు అయోడిన్ ఉప్పునే తీసుకోవాలని తెలిపారు. హోటల్స్ రెస్టారెంట్స్ వీధుల్లో. ఆహార పదార్థాలు విక్రయించేవారు. తక్కువ ధరకు ఉప్పును కొనుగోలు చేసి. వంటల్లో వాడుతుంటారని, దాని కారణంగా చిన్నారులు ఎదుగుదల లోపం, బుద్ధి మాద్యం, పెద్ద వయసు వారిలో థైరాయిడ్ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. అయోడిన్ లోపం వల్ల ప్రబలే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అయోడిన్ పరీక్షలు కిట్ల ద్వారా ఉప్పులో అయోడిన్ శాతాన్ని పరీక్షించి విద్యార్థులకు చూపించారు. అయోడిన్ ఉప్పు త్వరగా ఆవిరి అయ్యే లక్షణం ఉంటుందన్నారు.

ఎండ వేడిమి లేదా గాలి తగలకుండా జాగ్రత్త తీసుకోవాలని, దానిని గాలి చొరబడని మూత ఉన్న డబ్బాలలో నిలువ చేయాలని తెలిపారు. హెడ్మాస్టర్ శ్రీనివాసులు. సామాజిక ఆరోగ్య అధికారి మా బున్ని, ఆశా కార్యకర్త సిబ్బంది ఖలీల్ పాల్గొన్నారు.



డాక్టర్ భరత్‌ను సన్మానిస్తున్న మైపర్ అధ్యాపకులు, విద్యార్థులు

మైపర్‌లో నేషనల్ ఫార్మసీ వీక్ వారోత్సవాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు నగరంలోని ఎ. క్యాంప్ మైపర్ ఫార్మసీ కళాశాలలో సోమవారం నేషనల్ ఫార్మసీ వీక్ సందర్భంగా ప్రముఖ ఎండో క్రినాలజిస్ట్ డాక్టర్ బి.భరత్ విద్యార్థులకు సేఫ్ డ్రగ్ యూస్ గురించి అవగాహన కల్పించారు. డయా బెటిస్‌ను కంట్రోల్ చేసుకోవాలని, దానిపైన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. వాయిస్ రికార్డ్ అదేవిధంగా డయా బెటిక్ మందులు వాడేటప్పుడు ఫార్మసిస్టులు డయాబెటిక్ పేషెంట్స్‌కు మందులు ఎలా వాడాలనే, తగు జాగ్రత్తలు సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్టెల్లా సతీష్ , సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ జయ రవి కుమార్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కాసర్ల సురేష్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రాష్ట్రానికి జగన్ ఎంతో అవసరం'

గోకులపాడులో వైసిపి జెండావిష్కరణ

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి మళ్ళీ కావాలని వైసిపి మండల కన్వీనర్ కురువ పెద్ద ఈశ్వరయ్య ఆకాంక్షించారు. సోమవారం కల్లూరు మండలం ఏ గోకులపాడు గ్రామంలో వై నీడ్ జగన్ కార్యక్రమాన్ని నాయకులు మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా వైసిపి పతాకాన్ని మండల కన్వీనర్ పెద్ద ఈశ్వరయ్య ఎగురవేశారు. అనంతరం గ్రామానికి విడుదల చేసిన అభివృద్ధి పథకాల జాబితాలో నిధులను నమోదు చేసిన బోర్డును ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని వివరించారు. వైసిపి నాయకులు పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, 26 వార్డ్ కార్పొరేటర్ దండు లక్ష్మీకాంతరెడ్డి, గోకులపాడు ,సల్కాపురం, మార్కాపురం, సర్పంచులు సుంకులమ్మ, బి.మద్దిలేటి, బి గణ మద్దిలేటి, పర్ల ఎంపీటీసీ అశోక్ వర్ధన్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ కొంగనపాడు కేశవరెడ్డి,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకులో కాలుజారి పడి

ఇద్దరు చిన్నారులు మృతి

- పెద్దహరివాణం గ్రామంలో విషాద ఛాయలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఎస్ఎస్ ట్యాంకులో కాలుజారి పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. ఈ సంఘటన మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. నీరు తాగేందుకు వెళ్లిన చిన్నారులు కాలు జారి ఎస్ఎస్ ట్యాంకులో పడిపోయారు. గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించేలోపు మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


మృతి చెందిన చిన్నారులు

పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఈరన్న, పార్వతిల కుమారుడు మంజునాథ (11) 5వ తరగతి, అబ్బాస్, ఆషాల కుమారుడు అలీ అక్బర్ (10) 4వ తరగతి మండల పరిషత్ తెలుగు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం ఉదయం పాఠశాలకు వెళ్తున్నామని చెప్పి బయల్దేరారు. పాఠశాలలో బ్యాగులను ఉంచి బయటకొచ్చి గ్రామానికి సమీపంలో ఉన్న ఎస్ఎస్ ట్యాంకులో నీళ్లు తాగేందుకు వెళ్లి కాలు జారిపడి పడ్డారు. అక్కడే ఉన్న ఒక బాలుడు, మృతదేహాలు కేకలు వేయడంతో గ్రామస్తులు వచ్చారు. పది మంది యువకులు ఎస్ఎస్ ట్యాంకులోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. అరగంట తర్వాత పిల్లలు దొరకడంతో ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. చిన్నారులు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పిల్లల తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా సిఐ నిరంజన్ రెడ్డి, ఇస్వీ ఇన్ఛార్జ్ ఎస్ఐ వీరయ్య తెలిపారు. ఈరన్న, పార్వతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందారు. అబ్బాస్, ఆషాకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న అలీ అక్బర్ మృతి చెందారు.

చిన్నారుల తల్లిదండ్రులకు పరామర్శ

పిల్లల కుటుంబ సభ్యులను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు, మండల కార్యదర్శి కె.లింగన్న, వైసిపి నియోజకవర్గ ఇన్ఛార్జ్ జయ మనోజ్ రెడ్డి, ఆరేకల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఎంఇఒ శివరాములు, సీఆర్పి హుసేనప్ప, సర్పంచి రాము, గ్రామస్తులు పరామర్శించారు.

ఎస్ఎస్ ట్యాంకుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

- సిపిఎం మండల కార్యదర్శి లింగన్న

ప్రమాదవశాత్తు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో పడి మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి, తక్షణమే ఎస్ఎస్ ట్యాంకుకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. పెద్దహరివాణం గ్రామంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అక్బర్ అలీ, మంజునాథలు ఎస్ఎస్ ట్యాంకులో తాగునీటి కోసం వెళ్లి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారు. ఆ కుటుంబాలకు తక్షణమే రూ.15 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలి. విద్యార్థుల కుటుంబాలకు సర్పంచి ఇచ్చిన హామీ మేరకు 15 రోజుల్లోపు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం.


ఎంఇఒతో మాట్లాడుతున్న లింగన్న

అంగన్వాడీలకు వేతనం పెంచాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆస్పరి

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీల సమ్మెలో భాగంగా స్థానిక సచివాలయం దగ్గర సిఐటియు మండల అధ్యక్షులు రామాంజనేయులు అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా జీతంలో సగం పింఛను ఇవ్వాలని, గ్రాట్యుటీ చెల్లించాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 8న చేపట్టే ధర్నాలో ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సిడిపిఒ నిర్మలా దేవికి వినతిపత్రం అందజేశారు. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, అంగన్వాడీ ప్రాజెక్ట్ అధ్యక్షులు జ్యోతిలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ విశ్వకుమారి, జానకి, ఎర్రమ్మ, విజయలక్ష్మి, రజిని, వెంకటలక్ష్మి, భార్గవి, పెద్దక్క పాల్గొన్నారు. **ఆలూరు:** మండల సూపర్వైజర్ వద్దకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణ స్వామి, మండల నాయకులు షాకీర్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి జయశ్రీ, అంగన్వాడీ నాయకులు ప్రభావతి, లక్ష్మి, సరస్వతి, సుజాతమ్మ, భారతి పాల్గొన్నారు. **ఆదోని:** సిడిపిఒ కార్యాలయం ముందు వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న, ఎఐటియుసి పట్టణ నాయకులు టి.వీరేష్, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, అంగన్వాడీ యూనియన్ నాయకులు వరలక్ష్మి, జానకి మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. పింఛను జీతంలో 50 శాతం ఇవ్వాలని, రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. సూపర్వైజర్ ప్రమోషన్‌కు 50 ఏళ్లు పెంచాలని, సర్వీసులో చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, వేతనంతో కూడిన లీవ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మెనూ ఛార్జీలను పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు ఇవ్వాలని, ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. అనంతరం కార్యాలయ అధికారి శంకరక్కకు వినతిపత్రం అందజేశారు. అంగన్వాడీ వర్కర్లు పద్మ, రేణుక, సరోజ, వీరమ్మ, మీనా కుమారి, రిజ్వానా పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులోని** సిడిపిఒ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గోవర్ధనమ్మ, సిఐటియు మండల అధ్యక్షులు సి.గోవిందు, బి.రాముడు మాట్లాడారు. సర్వీసులో చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, వేతనంతో కూడిన లీవ్ సౌకర్యం కల్పించాలని, మెనూ ఛార్జీలు పెంచాలని కోరారు. ఎన్నికల ముందు జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. లేకపోతే డిసెంబర్ 8 నుంచి అంగన్వాడీ కేంద్రాలను బంద్ పాటించి సమ్మెకు వెళ్తున్నట్లు నోటీస్ అందజేశారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ బాధ్యులు నాగేశ్వరమ్మ, పద్మ, శైలజ, అరుణ, నీరజ, లక్ష్మి, నాగలక్ష్మి, లత, రాణి, పుష్ప, మల్లేశ్వరి, మున్నీ, తులసి, హేమలత, ప్రభావతి, మేరీ, పద్మ, ప్రమీల, వరలక్ష్మి, జైతున్, సిఐటియు నాయకులు పి.రాజు పాల్గొన్నారు.


ఆస్పరిలో మాట్లాడుతున్న రాధాకృష్ణ


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

న్యాయమే గెలిచింది

- చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం హర్షనీయం : టిడిపి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం హర్షనీయమని, న్యాయమే గెలిచిందని టిడిపి నాయకులు తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టులు, మద్యం కుంభకోణం, ఇసుక దందాపై చంద్రబాబు పోరాటం ప్రారంభించగానే ప్రజల నుంచి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కక్షపూరితంగా జగన్ సర్కారు తప్పుడు కేసులు బనాయించిందని తెలిపారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయవ్యవస్థలో చివరికి నిజమే గెలుస్తుందని చెప్పారు. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆత్మ మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, టిడిపి మండల నాయకులు మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, ముస్లిం, మైనార్టీ నాయకులు మేటీ వలీ బాష, ఆఫ్గాన్ వలీ బాష పాల్గొన్నారు.

నీకు రాజకీయ భిక్ష పెట్టిందే టిడిపి..

గుర్తు పెట్టుకో బాలనాగిరెడ్డి...

- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

'నీకు రాజకీయ భిక్ష పెట్టిందే టిడిపి. గుర్తు పెట్టుకో బాలనాగిరెడ్డి' అంటూ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మాధవరం గ్రామంలో వివాదం జరిగిన స్థలంలోనే మరో కట్టను కట్టారు. టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి అధ్యక్షతన టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైతన్య రథంపై నుంచి ఆయన మాట్లాడారు. రాజకీయ భిక్ష పెట్టి ఎమ్మెల్యేను చేసిన టిడిపి జెండాకు వైసిపి రంగులు వేయడం తగునా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే ప్రజావేదిక కూల్చారని, ఆయన అడుగు జాడల్లో నడుస్తూ టిడిపి జెండా కట్టకు వైసిపి రంగులు వేయించారని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి చేయలేని వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోందని విమర్శించారు. ధమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడదామని, లేకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేద్దామని, ఎవరు గెలుస్తారో చూద్దామని సవాలు విసిరారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు నీరందించి మెప్పు పొందాలని, ప్రతిపక్ష నేతలపై దాడులు, జెండా కట్టల విషయంలో తగాదా పెట్టడం మంచిది కాదని హితవు పలికారు. నియోజకవర్గానికి 5 సాగునీటి ప్రాజెక్టులకు గతంలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారని, వాటిని ప్రారంభించలేక పోయారని తెలిపారు. నియోజకవర్గంలో రైతులు, కూలీలు వలస వెళ్తున్నారని, నివారణ చర్యలు లేవని విమర్శించారు. పొలాలు, స్థలాలు ఆక్రమించుకోవడం, అక్రమ మద్యం, ఇసుక అమ్ముకోవడం తప్ప నియోజకవర్గానికి ఏమీ ప్రయోజనం లేదని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే సహించనని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడు, తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బూదూరు మల్లికార్జున రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప డేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, నాయకులు కృష్ణమోహన్ రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, నాడిగేని రంగన్న, తెలుగు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు భరధ్వాజ్ శెట్టి, రవితేజ శెట్టి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, చావిడి వెంకటేష్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, అబ్దుల్, విజయరామిరెడ్డి, అశోక్ రెడ్డి, కురుగోడు, మారెప్ప, యోబు, బీసీ సాధికార సభ్యులు కురవ మల్లికార్జున, మీసేవ ఆంజనేయులు, బొగ్గుల నరసన్న, తిక్కస్వామి గౌడ్, చిలకలడోన హనుమంతు, బంద్రాల నరసింహులు, మాలపల్లి చంద్ర పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న తిక్కారెడ్డి

జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా నాయకులు రామాంజనేయులు

ప్రజాశక్తి - కోసిగి

డిసెంబర్ 15, 16, 17న కర్నూలులో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు కోరారు. సోమవారం కోసిగిలో రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని మండలాలు నిత్యం కరువు, కాటకాలకు గురవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు, వ్యవసాయ కూలీలు కేవలం ఆరు నెలలు మాత్రమే ఇక్కడ ఉంటారని చెప్పారు. మిగతా ఆరు నెలలు బతకడానికి సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారని తెలిపారు. పాలకుల నిర్లక్ష్యమే దీనికి కారణమన్నారు. ప్రాంతానికి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి కింద పని దినాలు పెంచి రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని కోరారు. ఆర్‌డిఎస్ ప్రాజెక్టు పనులను వెంటనే చేపట్టాలని, పులికనుమ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. వ్యకాస పెద్దకడభూరు మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లయ్య, ఈరన్న, సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు, రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామాంజనేయులు

బాబుకు బెయిల్ మంజూరు కావడంతో

టిడిపి సంబరాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. సోమవారం టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక రాఘవేంద్ర స్వామి మఠం ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రాఘవేంద్ర సర్కిల్‌లో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొన్నారు. బాణసంచా పేల్చి ఆనందాలు పంచుకున్నారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ... ఆధారాలు లేని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును 56 రోజులు జైలులో ఉంచారని, చివరకు నిజాయితీ గెలిచిందని తెలిపారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు.


మంత్రాలయంలో సంబరాలు జరుపుకుంటున్న నాయకులు


ఎమ్మిగనూరులో సంబరాలు జరుపుకుంటున్న నాయకులు

జిల్లా మొత్తాన్ని కరువుగా ప్రకటించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ, నారాయణ

ప్రజాశక్తి - ఆస్పరి

జిల్లా మొత్తాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, కెవి.నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రామతీర్థం దగ్గర ఆస్పరి, ఆలూరు, హాలహర్వి మండలాల సమావేశం నిర్వహించారు. సిపిఎం మండల నాయకులు బాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టాల్లో కూరుకుపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బతుకెందుకు అవ్వకాశం లేక వ్యవసాయ కూలీలు పిల్లాపాపలతో కలిసి వలస వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టం కింద పనులు చేపట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వమని జగన్మోహన్ రెడ్డి, ప్రధాని మోడీ నిరంతరం గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. దశాబ్దాల తరబడి వర్షాధారంపైనే జీవిస్తున్న జిల్లా రైతులకు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి ఉంటే ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులు వచ్చేవి కాదన్నారు. రాయలసీమ నుంచి ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకులు ఉన్నా ఈ ప్రాంతంలోని సాగు, తాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూస్తే ప్రయోజనం లేదని, వెంటనే పోరుకు సిద్ధం కావాలని కోరారు. జిల్లాలో కరువు సహాయక చర్యల్లో భాగంగా ఎకరాకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25 వేలు, కేంద్రం రూ.25 వేలు ఇవ్వాలని, కూలీలకు కూడా కరువు భత్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనిని 200 రోజులకు పెంచి రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని కోరారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు, ఆలూరు మండల కార్యదర్శి షాకీర్, నాయకులు నారాయణ స్వామి, రంగస్వామి, రామాంజినేయులు, రవి, మధు రెడ్డి, మల్లికార్జున, రంగప్ప, మైనా, ఈరన్న, గోవర్ధన్, విఠల్, ధనంజయ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణ

వైసిపిలో అవినీతి రహిత పాలన

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని


ప్రజలకు నేరుగా పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవినీతి రహిత పాలన సాగిస్తున్నారని మున్సిపల్ ఛైర్మన్ బి.శాంత తెలిపారు. సోమవారం ఆదోనిలోని 14వ వార్డులో శాంత, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవా, రాష్ట్ర డైరెక్టర్ హమాద్ బాష, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు నియాజ్ అహ్మద్, జెసిఎస్ కన్వీనర్ మధుసూదన్ శర్మ, ఆర్‌టిసి రహీం పర్యటించి 'ఎపికి జగనే ఎందుకు కావాలి'లో వివరించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వార్డు ఇన్‌ఛార్జీ సికిందర్, మమ్మత్తు స్వామి బాలాజీ, ఆనంద్, చలపతి, టిప్పు, షేక్షావలీ, తాయన్న, శీన, బండి నిజాం, బండి ఉస్మాన్, గని, చాంద్, బాష పాల్గొన్నారు.

చిప్పగిరి : ముఖ్యమంత్రి జగన్ పరిపాలనలో సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసినట్లు ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య, సర్పంచి ప్రేమ్ కుమార్ తెలిపారు. మండలంలోని నేమకల్లు గ్రామంలో సర్పంచి ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న 'సంక్షేమ పథకాల బోర్డు'ను ఆవిష్కరించారు. 'ఎపికి జగనే ఎందుకు కావాలి'పై ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల కింద దాదాపు రూ.26.51 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ సంక్షేమ పథకాలన్నీ మళ్లీ పొందాలంటే 2024లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో పెద్దలతో సమావేశమై, సమస్యలు తెలుసుకుని పల్లెనిద్ర నిర్వహించారు. ఎంపిటిసిలు బుడ్డ సుంకన్న, భీమలింగ, అసెంబ్లీ బూత్ కన్వీనర్ రాజన్న, సచివాలయ కన్వీనర్లు గిరి, గురునాథ, వైసిపి నాయకులు డాక్టర్ వీరాంజనేయులు, సత్తిరెడ్డి, గురుదాసు, శ్రీనివాసులు, సుంకన్న, ఎర్రి స్వామి, వైసిపి ఎస్సీ మండల కన్వీనర్ నాగరాజు, నెట్టి, తిప్పయ్య, ఎంపిడిఒ సివి.కొండయ్య, ఇఒఆర్‌డి బాలన్న పాల్గొన్నారు.

మంత్రాలయం : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నట్లు వైసిపి రాష్ట్ర యువ నేత వై.ప్రదీప్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాధవరం గ్రామంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసిపి మండలాధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మిసల్ రాజశేఖర్ రెడ్డితో కలిసి 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు పరోక్షంగా, ప్రత్యక్షంగా రూ.21,59,68,649 లబ్ధి చేకూర్చినట్లు బోర్డును ఆవిష్కరించారు. వాలంటీర్లకు కిట్లు పంపిణీ చేశారు. సచివాలయం నుంచి ర్యాలీగా సర్కిల్ వరకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వైసిపి జెండాను ఎగురవేశారు. అక్కడి నుంచి రాజశేఖర్ రెడ్డి ఇంటి వరకు ఊరేగింపు నిర్వహించారు. వైసిపి నాయకులు రోగప్ప, ఉప సర్పంచి చిట్టెమ్మ, జంగం వీరన్న స్వామి, భీమిరెడ్డి, బసవరాజు, వీరారెడ్డి, హనుమంత రెడ్డి, జగన్నాథ్, పైబాయి వెంకట రెడ్డి, అల్లం బాష, మాబాష, కురువ విజయ్, నరసింహులు, దేవా రెడ్డి, ముల్లా ఇస్మాయిల్, వలీ, వగరూరు బ్రదర్స్ పాలరాజు, అరుణ్, ఆంధ్రయ్య, దావీదు, పెద్ద లోకప్ప, చిన్న లోకప్ప, ఫరీద్, చిన్న ఖాజా, రామయ్య పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని నేలతలమర్రి గ్రామంలో 'ఎపికి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి భర్త లుముంబ, వ్యవసాయ సలహా సంఘం మండల అధ్యక్షులు హంపిరెడ్డి, జెసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడారు. నేలతలమర్రి గ్రామ సచివాలయ పరిధిలో రూ.16.39 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ఇఒఆర్‌డి సూర్యనారాయణ, వైసిపి నాయకులు జయరామ్, సహదేవుడు పాల్గొన్నారు.


దేవనకొండలో మాట్లాడుతున్న హంపి రెడ్డి


ఆదోనిలో పథకాలను వివరిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ శాంత


చిప్పగిరిలో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు


మంత్రాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారని

ఐటిడిపి కార్యకర్తపై ఎస్ఐ దాడి

- కార్యకర్తకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - కోసిగి

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారని ఐటిడిపి కార్యకర్తపై ఎస్ఐ దాడి చేశారు. గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తను టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఐటిడిపి మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్ సాబ్‌ను ఎస్ఐ సతీష్ కుమార్, కానిస్టేబుల్ సంజీవ్ కుమార్‌లు పోలీసు స్టేషన్‌లో బెల్టు, లాఠీతో కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. బాధితుని వివరాల మేరకు... కోసిగి పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న సంజీవ్ కుమార్ ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో షేక్ హుస్సేన్ సాబ్‌కు ఫోన్ చేసి అర్జెంట్‌గా అంబులెన్స్ కావాలని, ఎక్కడ ఉన్నా కోసిగి ప్రభుత్వాస్పత్రి దగ్గరికి రావాలని చెప్పారు. హుస్సేన్ సాబ్ హుటాహుటిన ప్రభుత్వాస్పత్రి దగ్గరకు వెళ్లగా అక్కడే ఉన్న కానిస్టేబుల్ సంజీవ్ కుమార్ సెల్ ఫోన్ లాక్కొని, బైక్‌పై పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఎందుకు స్టేషన్‌కు తీసుకొచ్చారని హుస్సేన్ సాబ్ అడిగారు. ఎస్ఐ చెప్పారని, స్టేషన్‌లోనే కూర్చోవాలని చెప్పారు. 4 గంటల తర్వాత ఎస్ఐ సతీష్ కుమార్ పోలీసు స్టేషన్‌కు వచ్చి రాగానే బెల్ట్, లాఠీతో హుస్సేన్ సాబ్‌ను కొట్టారు. ఎందుకు కొడుతున్నారని అడిగినందుకు 'సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటున్నావు. టిడిపికి బాగా పని చేస్తున్నావు' అని పరుష పదజాలంతో దుర్భాషలాడుతూ తిట్టారు. 'ఎవరికైనా చెబితే నీపైన కేసు పెట్టి మక్కిలి ఇరగకొడతాన'ని బెదిరించారు. రాత్రి 10 గంటల సమయంలో స్టేషన్ నుంచి వదిలేశారు. గాయాలతో ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధితుడు తెలిపారు. సమాచారం అందుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూక్ షుక్లి, మీడియా కోఆర్డినేటర్ గౌస్‌లు సోమవారం ఆదోని ఆస్పత్రిలో హుస్సేన్ సాబ్‌ను పరామర్శించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థ పూర్తిగా అధికార పార్టీకి దాసోహమై, టిడిపిలో చురుకుగా పని చేస్తున్న కార్యకర్తలను భయపెడుతున్నారని తెలిపారు. ఎస్ఐ సతీష్ కుమార్, కానిస్టేబుల్ సంజయ్ కుమార్‌పై కోర్టులో ప్రయివేట్ కేసు వేస్తామని చెప్పారు. టిడిపి నాయకులు వక్రాని వెంకటేష్, నాడిగేని అయ్యన్న, భరద్వాజ్ శెట్టి, రవితేజ శెట్టి, గవిగట్టు వీరయ్య, గుండాల వీరయ్య, సల్మాన్ రాజు ఉన్నారు.


కార్యకర్తను పరామర్శిస్తున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

'కరువుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి'

ప్రజాశక్తి - హొళగుంద

కేంద్ర, రాష్ట్ర కరువుపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, ప్రజలపై లేనిపోని భారాలు మోపడం సరికాదని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 9 ఏళ్లలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల కోసం ఏ ఒక్క మంచి పని కూడా చేయలేదని విమర్శించారు. అంబానీ, అదాని లాంటి కార్పొరేట్‌లకు ఉన్నదంతా దోచు పెడుతూ ప్రజలను కష్టాల్లోకి నెట్టిందన్నారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం రోడ్లు, తాగునీటి సమస్యలను పరిష్కరించకుండా సంక్షేమ పథకాలు అంటూ ప్రజలపై భారాలు మోపుతోందని విమర్శించారు. వర్షాల్లేక అనావృష్టితో ప్రజలు గ్రామాలు వదిలి వలసబాట పట్టారని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హమాలీ యూనియన్ నాయకులు వెంకటేష్, రాముడు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

అన్ని అంశాలకూ సంబంధించిన పుస్తకాలు ఉన్న గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని ముఖ్యఅతిథులు మున్సిపల్ ఛైర్మన్ శాంత, చిన్మయ విద్యాలయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుస్మిత, నెహ్రూ మెమోరియల్ ఇన్‌ఛార్జీ రామయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దేవప్రసాద్ తెలిపారు. సోమవారం ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారిణి కె.సుజాత అధ్యక్షతన ఆదోని గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు, పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠకులు పాల్గొన్నారు. **ఆస్పరిలో** గ్రంథాలయ అధికారి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజుల పాటు జరిగిన 56వ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన్, వైసిపి మండల కన్వీనర్ పెద్దయ్య, మండల మాజీ కన్వీనర్ రామాంజనేయులు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారి విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ... అందరి సహకారంతో వారోత్సవాలు విజయవంతంగా ముగిశాయని, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ సిఇఒ అశోక్, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రాజగోపాల్ రెడ్డి, వైసిపి నాయకులు తిమ్మప్ప, శివారెడ్డి, వార్డు సభ్యులు అలీ బాష, విజేత, నారాయణ, నోబుల్ స్కూల్ ఉపాధ్యాయులు బాలరాజు, రామకృష్ణ, జంషుర్ వలీ, సతీష్, నారాయణ, పాఠకులు నరసప్ప, రామకృష్ణ, రవి, ప్రకాష్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. **నందవరంలో** గ్రంథాలయాధికారి వై.శివరామప్రసాద్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు జి.రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ ఎం.ప్రసాద్, టి.రంగముని పాల్గొని గ్రంథాలయాల గురించి వివరించారు. వ్యాచరచన, చిత్రలేఖనం, వక్తృత్వ, పరుగు పందెం పోటీల్లో విజేతలుగా నిలిచిన 60 మంది విద్యార్థులకు బహుమతులను అందజేశారు. **కౌతాళంలో** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. గ్రంథాలయ అధికారి మధులినా మాట్లాడుతూ... కన్నడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. **ఆలూరు,** మొలగవల్లి గ్రంథాలయ అధికారుల ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఆలూరు గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉమా ఫంక్షన్ హాలులో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, న్యాయవాది ప్రసాద్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. మొలగవల్లి గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో కార్యాలయంలో జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు బహుమతులు ప్రదానం చేశారు. ప్రముఖ కవి అన్నే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస నాయుడు, ప్రకాష్, అశ్విని, ఈరన్న, అనసూయమ్మ, రామాంజినేయులు, గ్రామస్తులు రాజేంద్ర ప్రసాద్, దానప్ప, పుస్తక నిక్షిప్త కేంద్ర నిర్వాహకులు రంగస్వామి, రాజమ్మ పాల్గొన్నారు.


నందవరంలో బహుమతులు అందజేస్తున్న సిబ్బంది


కౌతాళంలో బహుమతులు అందజేస్తున్న సిబ్బంది





గోరుకల్లు రిజర్వాయర్ వద్ద పంపింగ్ స్టేషన్‌ను సందర్శించిన మంత్రి బుగ్గన

ఆలయాల్లో కార్తీక శోభ

- శ్రీశైలం, మహానంది క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు
- మహానందిలో భక్తులకు నీడ వసతి కరువు - ఎండలోనే పూజా కార్యక్రమాలు



పాతాళగంగలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాన్ని సందర్శిస్తున్న భక్తులు వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించారు. కార్తీక దీపాలను వెలిగించి, అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు తెల్లవారు జామున 3 గంటలకు ఆలయ ద్వారాలు తెరచి భక్తులకు దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేశారు. తెల్లవారు జామున 4 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు, అలాగే సాయంకాలం ఐదున్నర గంటల నుండి రాత్రి 11 గంటల వరకు భక్తులకు స్వామి అమ్మవార్లకు దర్శనానికి ఏర్పాటు చేశారు. భక్తులందరికీ స్వామివార్ల అలంకార దర్శనానికి మాత్రమే అవకాశం కల్పించారు. క్యూ కాంప్లెక్స్‌లోని భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం అందజేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పరిపాలన భవనం సిబ్బందికి ప్రత్యేక డ్యూటీలు కేటాయించారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ తదితరులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సాయంత్రం పుష్కరిణి వద్ద లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా లక్షదీపోత్సవం, దశ విధ హారతులను నిర్వహించారు.

అన్న ప్రసాద వితరణకు విరాళం : శ్రీశైలం దేవస్థానం భక్తుల కోసం నిర్వహిస్తున్న అన్న ప్రసాద విత్తనానికి కార్తీక మాసం సందర్భంగా సోమవారం తాడిపత్రికి చెందిన జి.కరుణాకర్ రెడ్డి రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. దాతకు శేష వస్త్రాలను, ప్రసాదాలను అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

మహానందిలో భక్తులకు వసతులు కరువు

మహానంది : ప్రముఖ శైవ క్షేత్రం మహానందిలో కార్తీక మాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్షేత్రానికి వచ్చిన భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, కోనేరులలో, ధ్వజస్తంభం వద్ద కార్తీకదీపం వెలిగించి స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు చేసుకున్నారు. అలాగే క్షేత్రంలో కేదారేశ్వర స్వామి నోములు కూడా భక్తులు నిర్వహించుకున్నారు. కేదారేశ్వర వ్రత నోములు నోచుకోవడానికి రూ. 200 ఇచ్చి ఎండలో కూర్చొని చేసుకోవాల్సి వచ్చిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ అధికారులు ఆదాయం పైనే కాక వసతుల కల్పనపై కూడా దృష్టి పెట్టాలని భక్తులు మండిపడుతున్నారు. స్వామి వారి దర్శనానికి ప్రత్యేకంగా రూ. 50, రూ. 150, రూ.200 టికెట్లు ప్రత్యేకంగా తీసుకుంటున్నారు. అయితే భక్తులకు నీడ వసతి కల్పించేందుకు షామియనానాలు వేయడంలో ఒకరిపై ఒకరు చెప్పుకోవడం, దాతల కోసం ఎదురుచూపులు చూడడం తప్ప దేవస్థానం తరపున సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఆలయ అధికారులు ఇప్పటికైనా ఆలయ ఆదాయం కోసం కాకుండా వసతుల కల్పనపై కూడా దృష్టి పెట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.



కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు



మహానందిలో ఎండలోనే కేదారేశ్వర వ్రత నోములు చేస్తున్న భక్తులు

సంక్రాంతికి వాటర్ గ్రిడ్ పనులు పూర్తి

- క్రిస్మస్‌కల్లా గోరుకల్లు నుంచి బుగ్గానిపల్లె నీటిశుద్ధి కేంద్రానికి నీరు
- ఫిబ్రవరి ఆఖరికి డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీరందిస్తాం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల/పాణ్యం



మేఘా నిర్మాణ సంస్థ ఎండితో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

సంక్రాంతి పండగ కల్లా బేతంచెర్లకు స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వడమే లక్ష్యంగా వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనుల పూర్తికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. క్రిస్మస్ నాటికల్లా పాణ్యంలోని గోరుకల్లు రిజర్వాయర్ నుంచి బేతంచెర్లలోని బుగ్గానిపల్లె తండాలో నిర్మిస్తోన్న నీటి శుద్ధి కేంద్రానికి నీరు తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. ఫిబ్రవరి నెలాఖరుకల్లా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్యాపిలి, డోన్, బేతంచెర్ల మండలాలన్నింటికీ తాగునీరిస్తామన్నారు. సోమవారం గోరుకల్లు రిజర్వాయర్, బుగ్గానిపల్లె తండాలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను మంత్రి సందర్శించారు. గోరుకల్లు నుండి డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలికి వెళుతున్న తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం బేతంచెర్లలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రితో మేఘా నిర్మాణ సంస్థ ఎండి పివి.కృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 217 కోట్ల రూపాయలతో 138 గ్రామాలకు రోజుకు 15 క్యూసెక్కుల నీటిని డోన్ నియోజకవర్గ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపడుతున్న పైప్‌లైన్ నిర్మాణపనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పైపులు, మ్యాన్ పవర్ కొరతపై దృష్టి సారించి మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు వేగంగా పూర్తయ్యేందుకు కావాల్సిన అటవీ, జాతీయ రహదారుల అనుమతులు సహా సవరించిన అంచనా మొత్తానికి ఆమోదం తెలిపారన్నారు. మేఘా ఎండి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టును త్వరిగతిన పూర్తి చేయడం కోసం మరో 600 మందిని వారంలోగా ప్రాజెక్టు మేనేజర్లు, ఇన్‌ఛార్జ్‌లు, కో ఆర్డినేటర్లు, కార్మికులను నియమిస్తామని మంత్రికి వివరించారు. 6 క్లస్టర్లను పూర్తి చేసేందుకు 20 బృందాలను నియమించుకుని రెండు షిఫ్టులుగా పని చేసేలా చర్యలు చేపడతామన్నారు. మూడవ క్లస్టర్ పనులు పూర్తి చేసేందుకు సాంకేతికంగా ఎక్కువ సమయం తీసుకునే అవకాశమున్న నేపథ్యంలో సమాంతరంగా మిగతా పనులపై దృష్టి సారిస్తామన్నారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 పంప్ హౌస్‌లు, రైల్వే క్రాసింగ్‌లు, ఇటుక,విద్యుత్ పనులకు కావలసిన సమగ్ర వనరులను వారంలోగా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. బలపాలపల్లె, బుగ్గానిపల్లె, ముగ్ధవరం ప్రాంతాల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సుగాలి మెట్ట దగ్గర వాటర్ పైప్ లైన్‌కు అవసరమైన రక్షణ ఏర్పాట్లు చూడాలన్నారు. పైప్‌ల కొరతను అధిగమించేలా అవసరమైతే విజయవాడ నుంచి తీసుకువస్తామని మంత్రికి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, ప్రాజెక్టు ఇంజనీర్లు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంధాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణంలోని పింగళి సూరన స్మారక శాఖా గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పింగళి సూరన సారస్వత సంఘ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు హాజరై పింగళి సూరన రచించిన రాఘవ పాండవీయములోని విశేషాలను, అందులోని సాహిత్య మాధుర్యాన్ని విద్యార్థులకు వివరించారు. గణిత అధ్యాపకుడు మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు కె.నాగశేషులు, విజయ భాస్కర్ మాట్లాడారు. ఇంచార్జ్ గ్రంధాలయాధికారి అర్ఇ.శ్రీధర్ అతిథులను, **మిగతా 6వ పేజీలో...**



విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

కన్న కొడుకే గెంటేశాడు..

- న్యాయం చేయాలని పోలీస్ స్పందనలో వృద్ధుడు మొర

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

'నా కొడుకు రఫీ నన్ను బాగా చూసుకుంటానని చెప్పి నాకున్న ఒక ఎకరం పొలం పేరున రాయించుకున్నాడు. ఆ తర్వాత ఎకరం పొలం అమ్మేశాడు. ఇప్పుడు నా కొడుకు నన్ను సాకలేనని ఇంటి నుండి గెంటివేశాడు. నేను ముసలి వాడిని. నాకు న్యాయం చేయండి' అంటూ బిలకలగూడూరు గ్రామానికి చెందిన షేక్.అబ్దుల్ అజీస్ పోలీస్ స్పందన కార్యక్రమంలో ఎస్పికి విన్నవించాడు. సోమవారం నంద్యాలలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదిదారుల నుంచి మొత్తం 98 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని చెప్పారు. స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు.

ఫిర్యాదులలో కొన్ని..

- 'నాకు బెంగళూర్‌లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని మహేంద్ర నావద్ద నుండి రూ. 1 లక్ష 60 వేలు తీసుకున్నాడు. ఉద్యోగం ఇప్పించకుండా రూ. 40 వేలు మాత్రమే ఇచ్చి మిగితా డబ్బులు ఇవ్వకుండా నన్ను మోసం చేశాడు. న్యాయం చేయండి' అంటూ పెద్ద అయ్యలూరు గ్రామానికి చెందిన ఈ.రాజేష్ ఫిర్యాదు చేశాడు.
- 'నా పేరు శీలం.శ్రీనివాసులు. నేను వికలాంగుడిని. నేను నంద్యాల నుండి మా స్వగ్రామం వేంపెంట గ్రామానికి వెళ్తుండగా బండిఆత్మకూరు కరెంట్ ఆఫీసు వద్ద ట్రాక్టర్ డ్రైవరు అజాగ్రత్తగా నడిపి యాక్సిడెంట్ చేశాడు. ట్రాక్టర్ ఓనర్ రూ. 30 వేలు చికిత్స నిమిత్తం ఇచ్చారు. కానీ నాకు చికిత్సకు రూ. 3 లక్షలు ఖర్చు అయింది. నాకు న్యాయం చెయ్యండి' అని ఫిర్యాదు చేశాడు.

స్పందకు వచ్చిన ఫిర్యాదిదారులకు ఓంకారం దేవస్థానం వారిచే జిల్లా ఎస్పి భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి.వెంకట రాముడు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి జెవి సంతోష్, నంద్యాల తాలూకా సిఐ దస్తగిరి బాబు, సిఐలు చంద్రబాబు నాయుడు, సూర్యమౌళి తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి



లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

లబ్ధిదారులకు 'పిఎంఎవై'పై అవగాహన


ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని ఆర్.కృష్ణాపురం గ్రామంలో ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ హౌసింగ్ డిఈ నాగరాజు, ఆళ్లగడ్డ ఏఈ రమణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 20 నుంచి 26వ తేదీ వరకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంపై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గృహాలు ప్రారంభించని వారితో ప్రారంభించి, పూర్తి చేసుకోవడంతో పాటు అలాగే ఇండ్లు నిర్మించుకోవడం ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సదుపాయాలు లబ్ధిదారులకు వస్తాయని, డబ్బులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

యాగంటి క్షేత్రంలో ఎమ్మెల్యే దంపతులు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని ప్రముఖ సేవ చిత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానానికి వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయం మర్యాదలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు యామ మనోహర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు జోలాపురం తిరుపాల్, యామ చిన్న పుల్లారెడ్డి, బింగిమళ్ళ హనుమాన్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.



యాగంటి దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

పొదుపు, రుణ పరిమితిని పెంచుకోవాలి

జిల్లా సహకార శాఖాధికారి ఎం.వెంకట సుబ్బయ్య

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సంఘ సభ్యులు తమ పొదుపును, ఋణ పరిమితిని పెంచుకోవాలని జిల్లా సహకార శాఖాధికారి వెంకట సుబ్బయ్య సూచించారు. సోమవారం నంద్యాల పట్టణంలోని టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డులో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చైర్మన్ నాగిని రవిసింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార శాఖాధికారి యం. వెంకట సుబ్బయ్య, నంద్యాల జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి జి.వెంకటక్రిష్ణయ్య హాజరై మాట్లాడారు. గతంలో ప్రతి ఒక్క సభ్యురాలు చేస్తున్న పొదుపు 100 రూపాయల నుండి 200లకు పెంచుకోవాలని సూచించారు. అనంతరం సంఘం చైర్మన్ శిల్పా నాగిని రవిసింగా రెడ్డి మాట్లాడుతూ 2010 సంవత్సరం నంద్యాల పట్టణంలో మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ స్థాపించి నిరంతరంగా నేటికి 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. సహకార బ్యాంక్‌లో 13 వేల మంది మహిళలు ఖాతాదారులుగా ఉన్నారని, వీరికి ఇప్పటికి రూ. 22 కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని, చదువుకోవాలని అపుడే సమాజం, దేశం పురోభివృద్ధి సాధిస్తుందని తన మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి చెప్పిన విధంగా నేటికి వారి ఆశయాలకు అనుగుణంగా, స్ఫూర్తిగా తీసుకొని మహిళలకు రుణాలను అందజేస్తున్నామన్నారు. రుణాలను అందించడమే కాకుండా ఉచితంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అయినా వాటిని లెక్కచేయక పేదల కోసం శిల్పామహిళా సహకార బ్యాంకును కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం రూ. 16 లక్షలు సభ్యులకు రుణాలుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజరు జి.హరిలీల, యూనియన్ ప్రతినిధి ఎన్.నరసింహా రెడ్డి, సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



రుణాలను పంపిణీ చేస్తున్న చైర్మన్ నాగిని రవిసింగారెడ్డి

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు నిబంధనలు సడలించాలి

- అర్హులందరికీ మంజూరు చేయాలి
- ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో డిఆర్‌ఒకు వినతి

ప్రజాశక్తి - నంద్యాల

ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో ఉన్న కఠిన నిబంధనలను సడలించాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బందం జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్యను కోరింది. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ ప్రతినిధి బృందం డిఆర్‌ఒకు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మాట్లాడుతూ ప్రభుత్వం ఇవ్వాలనుకున్న మూడు సెంట్ల ఇళ్ల స్థలాల విషయంలో 60/40 షేర్ పేరుతో 40 శాతం జర్నలిస్టులు చెల్లించాలని షరతులు పెట్టడం వలన చాలా మంది అమౌంట్ చెల్లించలేని పరిస్థితి ఉందన్నారు. కాబట్టి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను నామినల్ ధరకు ఇవ్వాలని కోరారు. కుటుంబంలో జీవిత భాగస్వామికి ఇల్లు ఉంటే ఈ స్కీంకు అనర్హులని ప్రకటించడం బాధాకరమని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తిని నమ్ముకుని జర్నలిస్టులు పని చేస్తున్నారని, అలాంటి వారికి ఎలాంటి నిబంధనలు లేకుండా ఉదారంగా మూడు సెంట్ల స్థలం కేటాయించాలన్నారు. త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం తక్షణమే వెబ్‌సైట్‌లో దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ డి.మౌలాలి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు మాదాల శ్రీనివాసులు, కె.మద్దయ్య, నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, జగన్మోహన్, పాణ్యం నియోజకవర్గం అధ్యక్షులు సుబ్బయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి రంగస్వామి, బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నరసింహా రెడ్డి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు సుబ్బరాయుడు, జాషువా, ఇక్బాల్, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, జాకోబ్, రాజు, అబ్దుల్ మజీద్, బాబు తదితరులు పాల్గొన్నారు.



డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ముస్లిముల కల త్వరలోనే సాకారం : ఎమ్మెల్యే

- షాదీ ఖానా నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలోని ముస్లిముల కల త్వరలోనే నెరవేరబోతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అవుకు మెట్ట కోయిలకుంట్ల రోడ్డు సమీపంలో ఒక కోటి 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న షాదీ ఖానాకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. జండేవాలే సాహెబ్ సయ్యద్ అబ్దాల్ హుస్సేన్ సాహెబ్ హుస్సేన్ ఖాద్రి హాజరై షాదిఖానా నిర్మాణానికి ఫాతేహాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లిముల కోసం 4 శాతం రిజర్వేషన్ కల్పించి విద్య, ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పించారని చెప్పారు. ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో మళ్లీ సిఎంగా చేసుకోవాలని, తనను ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించి ముస్లింలు తమ రుణాన్ని తీర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, జడ్పిటిసి సుబ్బలక్ష్మమ్మ, పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచి ఈసారి ఎల్లమ్మ, వైసిపి మైనారిటీ నాయకులు జిఎం టాకీస్ మహబూబ్ పీరా, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, అత్తార్ జాహిద్ హుస్సేన్, సైకిల్ షాప్ మహబూబ్ వలి, ఎవరెస్ట్ బాబు, సజ్జాత్ హుస్సేన్, భానుముక్కల సహకార పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఈవో ఖలీల్, వార్డ్ మెంబర్లు సురేష్, జెటి వెంకటరామిరెడ్డి, ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, ముస్లింలు పాల్గొన్నారు.



షాదిఖానా నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే



గడపగడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గంగుల

ప్రజా సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రుద్రవరం : ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని డి కొట్టాల, శ్రీరంగాపురం, టి.కొట్టాల గ్రామాలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికలలో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఇంతకుమించి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందజేస్తామని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఆయా శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలో దుకాణాదారులు వస్తువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని తూనికలు, కొలతల శాఖ అధికారులు పేర్కొన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలో పలుచోట్ల తూనికల, కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆర్టిసి బస్టాండ్‌లోని దుకాణాలను తనిఖీలు చేయగా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు.

తోళ్లమడుగు సర్పంచి పదవికి రాజీనామా

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలం తోళ్లమడుగు సర్పంచి మొలక రాజారెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని సోమవారం కొలిమిగుండ్ల ఎంపిడిఒ జివి ప్రసాద్ రెడ్డికి అందజేశారు. తన వ్యక్తిగత కారణాల వల్ల సర్పంచి పదవికి రాజీనామా చేసినట్లు మొలక రాజారెడ్డి తెలిపారు. తన పదవీ కాలంలో తనకు సహకరించిన అధికారులకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



సర్పంచి పదవికి రాజీనామా చేస్తూ పత్రాన్ని ఎంపిడిఒకు అందజేస్తున్న మొలక రాజారెడ్డి


ఐడెంటి కార్డులను పంపిణీ చేస్తున్న ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-డోన్

ఇన్నర్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే ఐడెంటి కార్డులను పంపిణీ చేసినట్లు ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.శాలినిప్రకాష్ తెలిపారు.సోమవారం డోన్ మండల పరిధిలోని యు.కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 325 మంది విద్యార్థులకు డోన్ పట్టణానికి చెందిన విజయశ్రీ జువెలర్స్ యజమాని రామాంజనేయులు ఆచారి ఆర్థిక సౌజన్యంతో రూ. 20000 విలువ చేసే ఐడెంటి కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు కె.షాలినిప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిం చారు. విద్యార్థులకు ఇచ్చిన ఐడెంటి కార్డులు పదవ తరగతి చదివేంతవరకు ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే ఐడెంటి కార్డులు ఇచ్చేందుకు ఆర్థిక సహకారం అందించిన విజయశ్రీ జువెలర్స్ యజమాని రామాంజనేయులు ఆచారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఫౌండర్ రాజా సుజాత,సభ్యులు విజయమ్మ, శకుంతల, రాజకుమారి, వైష్ణవి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి


తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందచేస్తున్న ఆటో మొబైల్ కార్మికులు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

ఆటోనగర్‌కు స్థలాన్ని కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని శ్రీశైలం మండలం సున్నిపెంట తాసిల్దార్ రాజేంద్ర సింగ్‌కు ఆటో మొబైల్ కార్మికులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏ. బెనహర్, గౌరవ అధ్యక్షుడు ఆశీర్వాదం, ఎస్. కే. వలీ మాట్లాడుతూ సుండి పెంట గ్రామ పంచాయతీ పరిధిలో ఆటోమొబైల్ కార్మికులకు ప్రభుత్వం ఆటో నగర్ స్థలాన్ని కేటాయించి మౌలిక వసతులు కల్పించాలన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ దశలో పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చిన వారిలోఅధికంగా వున్నారని, ఇక్కడే పుట్టి ఇక్కడే చదువుకొని ఉపాధి కల్పన లేకపోవడంతో ఆటోమొబైల్, చేతివృత్తులు చేసు కొనుచు హైదరాబాద్- శ్రీశైలం రహదారి పక్కన ఇరు వైపులా కార్మికులుగా, మెకానిక్,ఎల్డర్లు,ఎలక్ట్రిషన్లుగా అనేక రకమైన చేతి వృత్తులు చేసుకుంటూ దాదాపు 150 మందికి ఉపాధి పొందుతున్నారన్నారు. స్పందించిన తహశీల్దార్ ఇరిగేషన్ నుండి గ్రామపంచాయతీ స్థలాన్ని రెవెన్యూకి ఆటోనగర్ సమస్యలను పరిష్కరించబడే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల అధ్యక్ష,కార్యదర్శులు వై.శీను, ఈ. మల్లికార్జున, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాగ మల్లికార్జున,నాగూర్ వలి,షేక్షావలి, బాబు,మస్తాన్, ఈర్ఫాన్,సుల్తాను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షేక్ బాబూలాల్ పుట్టినరోజు


అనాధ వృద్ధ శరణాలయంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి - చాగలమర్రి

రాష్ట్ర వైసిపి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, జిల్లా జేసిఎస్, కో ఆర్డినేటర్ షేక్ బాబులాల్ పుట్టినరోజు వేడుకలు వైసిపి సీనియర్ నాయకులు ముల్లా ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మండలంలోని నగల పాడు గ్రామ సమీపంలోని వృద్ధ అనాధ శరణాలయంలో వైసిపి సీనియర్ నాయకులు ముల్లా ఖాదర్ బాషా ఆధ్వర్యంలో వైసిపి నాయకులు దుప్పట్లు, భోజనాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబులాల్ సుఖ సంతోషాలతో, ఆయురారో గ్యాలతో ప్రజలకు మంచి చేస్తూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ జిగ్గిగారి షేక్ ఇబ్రహీం, వైస్ ఎంపీపీ ముల్లా మహమ్మద్ రఫీ, చక్రం బీడీ అధినేత ముల్లా షబ్బీర్ అహమ్మద్, వార్డు మెంబర్లు షబ్బీర్, వలిసాగారి షరీఫ్, విద్యా కమిటీ ఛైర్మన్ అబ్దుల్లా, సచివాల య కన్వీనర్ బషీర్, ముల్లా ఖాదర్బాషా , బావద్దీన్ , ఇస్మాయిల్ , ఖాసిం వలి , లాలూబా , షేక్షా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కిడ్నాప్ కేసు ఛేదన

- తండ్రి చెంతకు కుమారుడు

- 26 గంటల్లో ఛేధించిన పోలీసులు

ప్రజాశక్తి - పాములపాడు


తండ్రి చెంతకు చేరిన కుమారుడు

పాములపాడు మండలంలో వివేకానంద విద్యా విహార్‌లో చదువుతున్న ఐదో తరగతి విద్యార్థి విష్ణువర్ధన్ మొదట మిస్సింగ్ కేసు నమోదు అయినప్పటికీని ఆ తర్వాత కిడ్నాప్‌నకు గురైనట్లు పోలీసులు తెలుసుకుని 26 గంటల్లోనే కేసును ఛేధించారు. సోమవారం విద్యార్థి విష్ణువర్ధన్‌ను ఆచూకీ కనుక్కొని రక్షించి తండ్రికి అప్పగించారు. వివరాలు.. కిడ్నాపర్ మొదట కర్నూల్లో విద్యార్థిని వదిలిపెడతానని తండ్రికి ఫోన్ చేసి చెప్పాడు. మళ్లీ కిడ్నాపర్ లొకేషన్ మార్చాడు. దీంతో పోలీసులు కిడ్నాపర్ లొకేషన్ ట్రాక్ చేసి ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరిలో ఉన్నట్టు గుర్తించారు. చాకచక్యంగా సాంకేతిక పరిజ్ఞానంతో కిడ్నాపర్ నుండి విద్యార్థిని రక్షించారు. విద్యార్థి క్షేమంగా తండ్రి వద్దకు చేరుకున్నాడు. పోలీస్ వారికి జూటూరు గ్రామస్తులు, నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి కిడ్నాప్‌నకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

ప్రమాదకరంగా.. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

- రక్షణ గోడలు లేకపోవడంతో పొంచిన ప్రమాదాలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

పట్టణంలో పలు ప్రధాన రహదారులలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ గోడలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం కలదని పరిసర ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రోడ్లకు ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్లకు కంచ లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఆందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని కేజీ రోడ్డు, లింగం వీధి, సాయిబాబా పేట, తదితర కాలనీలలో కంచలేని ట్రాన్స్ఫార్మర్లు దర్శనమిస్తున్నాయి. వీటి వల్ల ప్రమాదాలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాధులు లేరని కాలనీ వాసులు వాపోతున్నారు. పాఠశాలకు అతి సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉండి వాటికి రక్షణ కవచలు లేకపోవడం వల్ల విద్యార్థులు, పాదాచారులు, ద్విచక్ర వాహన దారులు, చిన్న పిల్లలు, వృద్ధులు విద్యుత్తు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


రక్షణ గోడ లేకుండా ఉన్న ఉన్న ట్రాన్స్‌ఫార్మర్


బయటకు కనిపిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్‌లు, తీగలు

రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి

- కె రాజు, సాయిబాబా పేట.



సాయిబాబా పేట స్కూల్ దగ్గర, హాజీ నగర్‌కు వెళ్లే రోడ్డు మీద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి. రక్షణ గోడలు లేకపోవడం వల్ల విద్యుత్ ప్రమాదంలో జరిగా అవకాశం ఉంది.

ఇబ్బందికరంగా ఉంది

- రామకృష్ణ, సాయిబాబా పేట.



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లకు రక్షణ గోడలు లేకపోవడంతో భయాందోళనకు గురువుతున్నాం. చిన్నపిల్లలు, వృద్ధులకు మరింత ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

అధికారులు స్పందించాలి

- ఎం నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు.



నందికొట్కూరు పట్టణంలో అనేక ప్రాంతాలలో రహదారుల వెంట ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు చుట్టూ కంచె లేదు. దీని వల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

- రాములు నాయక్, విద్యుత్ ఎఇ.

ఇప్పటికే కొన్ని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ గోడలు ఏర్పాటు చేయడానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. నెలలోపు ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ గోడలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తాం.


పథకాల బ్యాలెట్‌ను అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

కరువుతో అవస్థలు పడుతుంటే బస్సు యాత్రలా.. : బిసి

ప్రజాశక్తి - అవుకు

రాష్ట్రంలో కరువుతో రైతన్నలు విలవిలలాడుతుంటే ఎవ్వరిని ఉద్ధరిద్దామని వైసిపి నేతలు బస్సుయాత్రలు చేపడుతున్నారని బనగానపల్లె మాజీ శాసనసభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. సోమవారం అవుకు పట్టణంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని మండపం వీధిలో ఉన్న దస్తగిరి స్వామి దర్గా వద్ద మొదట పూజలు నిర్వహించిన అనంతరం మండపం వీధి ఎస్సీ కాలనీలో ప్రతి ఇంటికి తిరిగి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగు దేశం పార్టీ అమలు చేయబోయే పథకాల గురించి మహిళలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అవుకు పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఐవి పక్కిరా రెడ్డి, జనసేన పార్టీ నాయకులు, రామాపురం, చెర్లోపల్లె, సింగన పల్లె,టిడిపి నాయకులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలను వివరించేందుకే 'పల్లెకు పోదాం' : ఎమ్మెల్యే


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

ప్రజాశక్తి - పాములపాడు

ప్రతి గ్రామానికి చేసిన అభివృద్ధి, ప్రజలు పొందిన సంక్షేమ పథకాలను వివరించేందుకే ప్రభుత్వం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. సోమవారం మండలంలోని తుమ్మలూరు గ్రామంలో పల్లెకు వెళ్దాం కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ హాజరై గ్రామంలో పొందిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాయన్నారు. ఇప్పటికీ అర్హులై ఉండి అందకుంటే అధికారుల దృష్టికి తెచ్చి పొందెందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రత్న రాధిక, ఈవోఆర్డి శ్రీనివాసులు నాయుడు, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, వేంపేంట సర్పంచ్ మాణిక్యమ్మ, రుద్రవరం సర్పంచ్ రామస్వామి, చెలిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, ఇస్కాల సర్పంచ్ మౌలాలి, మండల వైసీపీ నాయకులు రమణారెడ్డి, భూమా రాములమ్మ, జూటూరు మధు, ఉపేంద్ర, డైరెక్టర్ రామసుబ్బయ్య, నాయకులు రాజన్న, స్వామి దాసు, దానమయ్య, జనార్ధన్ పాల్గొన్నారు. **నందికొట్కూరు :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన కొనసాగుతోందని నందికొట్కూరు మండలం వైసీపీ అధ్యక్షుడు రవియాదవ్ అన్నారు. మండలంలోని కొనేటమ్మపల్లిలో ఎంపీపీ మురళీ కృష్ణారెడ్డి ఆధ్వర్య ంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో రవియాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును, జెండాను రవి యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి కలి మునిసా, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రహత్, బ్రాహ్మణ కొట్టుకూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూర్ సతీష్ రెడ్డి, డైరెక్టర్ గంగాధరప్ప, నందికొ ట్కూరు సింగిల్ విండో చైర్మన్ లక్ష్మి కాంత్ రెడ్డి, బ్రాహ్మణ కొట్టుకూరు వైసిపి ఎన్ వెంకట్రెడ్డి, వైస్ ఎంపీపీ పబ్బతి జ్యోతి, జెసిఎస్ కన్వీనర్ ఓంకార్ రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్ యాదవ్, ఎంపిటిసిలు సురేష్, నాగేశ్వరావు, తదితర నాయకులు పాల్గొన్నారు. **ఆత్మకూరు:** పట్టణంలోని కిషన్ సింగ్ సచివాలయ పరిధిలో 1,2,4,8,9,11 వార్డుల నందు 'ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి' మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఆసియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** మండల పరిధిలోని గూటిపల్లి గ్రామంలో 'వై ఎపి నీడ్ జగన్' నాయకులు బీరేలి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బేతంచెర్ల ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళీకృష్ణ, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, గూటిపల్లి సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ రంగస్వామి, తవిసి కొండ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, రహిమాన్ పురం సర్పంచ్ ప్రమీలమ్మ, గోరుమానకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు మల్లేశ్వర్ రెడ్డి, నేరేడుచర్ల నాగేశ్వర రావు, డాక్టర్ శేఖర్, తవిచకొండ తిరుమలేశ్వర్ రెడ్డి, హుసేనాపురం వెంకట శివుడు, సచివాలయం కన్వీనర్ సంజీవుడు, రామచంద్రారెడ్డి, రహిమాన్ పురం రామిరెడ్డి, నాగమల్లకుంట ఎద్దుల జయరామిరెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్లు మోహన్ రెడ్డి మోహన్ రెడ్డి, శ్రీనివాసులు, గొల్ల రాముడు, తదితరులు పాల్గొన్నారు.

బండి ఆత్మకూర్ : మండలంలోని సంత జూటూరులో వైసిపి యువ నాయకుడు కొంగీస శివశంకర్ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి హాజరై మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అనంతరం మండల మాజీ ఎంపీపీ దేశు వెంకట్రాంరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బారేడ్డి శ్రీనివాస్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముడివేల పుల్లారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పరమటూరు సహకార సంఘం అధ్యక్షులు బూరం శివలింగం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విక్రమ్ సింహ నాయక్, ఎంపీటీసీ చైతన్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ అర్హులైన ప్రజల వద్దకే పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం అని జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. మండలంలోని బోయల ఉప్పలూరు సచివాలయ పరిధిలో ఎపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో జడ్పి చైర్మన్, మండల వైసిపికన్వీనర్ అంబటి గురివిరెడ్డి సత్తి గారి రామిరెడ్డి పాల్గొని వైసిపి జెండా ఎగరవేసి,లబ్ధిదారుల డిస్ప్లేబోర్డును ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ ఈశ్వరయ్య, మండల సచివాలయాల కన్వీనర్ మొలక రాజారెడ్డి, నందిపాడు సర్పంచ్ గురువిరెడ్డి, యాపర్ల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కంబగిరి స్వామి పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ:** వై నీడ్ ఎపి జగన్ కార్యక్రమం మున్సిపాలిటి పరిధిలోని 7వ సచివాలయం వద్ద నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, మున్సిపాలిటీ జెసిఎస్ అధ్యక్షుడు కులూరు నరసింహా రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ బాబు, సచివాలయం కన్వీనర్లు లక్ష్మి నారాయణ, అన్వర్ తదితరులు పాల్గొని అర్హులకు వివిధ పథకాల ద్వారా అందిన నగదు మొత్తం వివరాల పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. అమీర్, జిలాన్, సికిందర్, భాస్కర్, షరీఫ్, ఖలీల్, షేక్ నజీర్, బీరువాల బాష, నల్లవుపల్లీ రఘునాథ్ రెడ్డి, కాలెబు, గౌస్ పీర్, ఖాజా పీర్, నూర్, ఖాదర్ బాష, ఆజాద్, బాష, ఖాజా తదితరులు పాల్గొన్నారు.


నందికొట్కూరు: కరపత్రాలను అందజేస్తున్న రవియాదవ్


బండి ఆత్మకూర్ : మాట్లాడుతున్న ఎంపీపీ చిన్న సంజీవరెడ్డి


కరపత్రం పంపిణీ చేస్తున్న నాయకులు

మహాధర్నాను జయప్రదం చేయండి : వ్యకాసం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రైతు, కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికై ఈ నెల 27, 28 న విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ ప్రజలను కోరారు. జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామ బస్టాండు ఆవరణంలో సోమవారం రోజు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆందోళన చేస్తున్న సిపిఎం వామపక్ష ప్రజాసంఘాలపై అరెస్టులు చేస్తూ నిర్బంధించడము తగదన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం వామపక్ష పార్టీలను ప్రజా సంఘాలను అన్ని విధాలుగా ఆదరించి ప్రజల తరపున చేసే ఉద్యమాలల్లో ప్రజలందరూ పాల్గొని తమ మద్దతు తెలిపాలన్నారు. ఎం రంగస్వామి, రవి, ప్రకాష్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు బెయిల్‌పై టిడిపి శ్రేణుల సంబరాలు

ప్రజాశక్తి - నందికొట్కూరు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు హైకోర్టు బెయిల్ మంజూరు కావడంతో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున నందికొట్కూరులో సంబరాలు చేసుకున్నారు. స్థానిక పటేల్ సెంటర్ నందు రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జయ సూర్య ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో లాయర్ జాకీర్, ఎస్ఎండి జమీల్, రసూల్ ఖాన్, టిడిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి, మా భాష, కాజా, వేణుగోపాల్, బొల్లెద్దుల రాజన్న, కళాఖర్, మద్దిలేటి, శ్రీనివాసులు, నిమ్మకాయల రాజు, మోహన్, పాల బాబు,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** స్థానిక గౌడ్ సెంటర్లో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల్లో భాగంగా స్థానిక టిడిపి నేతలు నాయకులు ఎన్టీఆర్ విగ్రహం ముందు బాణా సంచారాన్ని పేల్చి సంబ రాలు చేసుకున్నారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శివప్రసాద్ రెడ్డి, నాగూర్ ఖాన్, కలీముల్లా, మల్లికార్జునరెడ్డి, అబ్దుల్లాపురం బాష, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


నందికొట్కూరులో..


ఆత్మకూర్ : బాణా పంచుకుంటున్న టిడిపి శ్రేణులు

శ్లోక విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణానికి చెందిన శ్లోక (సిబిఎస్ఇ) పాఠశాల విద్యార్థి ఎస్ అబ్దుర్ రహీమ్ (6వ తరగతి) కర్నూలులో సంసిద్ (సిబిఎస్ఇ) శ్రీలక్ష్మి స్కూలులో నిర్వహించిన ఇంటర్ స్కూల్ లిటరరీ ఫెస్ట్ -2023 కాంపిటీషన్‌లో బంగారు పతకం సాధించాడు. సోమవారం శ్లోక పాఠశాల చైర్మన్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులను ఇలాంటి పోటీలలో పాల్గొనేలా చేయడం వల్ల వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీయవచ్చన్నారు. అనంతరం అబ్దుర్ రహీమ్‌ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ జె. శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్స్ కవిత, శ్రీదేవి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

5వ పేజీ తరువాయి... ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ పోటీ పరీక్షల విజేతలైన విద్యార్థులకు డాక్టర్ సహదేవుడు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, హుస్సేనప్ప తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్బరాయుడు, మెయిన్ పాఠశాల హెచ్ఎం సుదర్శన్‌లు తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి శౌరెడ్డి మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. శ్రీనివాసులు, విజయ్ కుమార్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ సిఐ రమేష్ బాబు అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి సిఐ రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం సిఐ రమేష్ బాబు, సమాజ సేవకులు రామ సుబ్బారెడ్డిని గ్రంథాలయ అధికారి అరుణకుమారి సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల హెచ్ఎం ఫిర్దోస్ అంజుమ్, హెచ్ఎం వీర రాఘవయ్య, గంగిశెట్టి వెంకట సుబ్బయ్య, వెంకట రాముడు లు పాల్గొన్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, మధు, వెంకటరెడ్డి, స్వరూప లను గ్రంథాలయ అధికారి బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వివిధ పోటీ పరీక్షల విజేతలకు బహుమతులను అందజేశారు. రిటైర్డ్ హెచ్ఎం శ్రీరాములు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** గ్రంథాలయ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా నందికొట్కూరు పట్టణ గ్రంథాలయంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా నందికొట్కూరు సబ్ జైలు సూపర్డెంట్ మల్లయ్య హాజరై పట్టణానికి చెందిన కూచిపూడి నృత్య కళాకారుని లిక్షిత శ్రీని సన్మానించారు. య్యారు. లిక్షిత శ్రీ వరల్డ్ రికార్డ్, గిన్నిస్ బుక్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్‌ను, నాట్య మయూరి, నృత్య నందిని బాలనందిని, బాల ప్రతిభ, నాట్య హంస, తదితర అవార్డులు రివార్డులను సాధించినందుకు గ్రంథాలయ అధికారి మురళీధర్ సన్మానించారు. **గడివేముల :** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయం నందు గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి పర్యవేక్షణలో వివిధ పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గడివేముల తహశీల్దార్ టి. శ్రీనివాసులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తహశీల్దార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ప్రసాద్ నాయుడు, సోమన్న విద్యార్థులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** పట్టణంలోని మల్లెవేముల బస్టాండులో గల శాఖా గ్రంథాల యంలో వారోత్సవాలు గ్రంథాలయ అధికారి రామచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు కృష్ణమూర్తి బహుమ తులను అందజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు శేషాద్రి, ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది లాలయ్య,విద్యార్థులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** బండి ఆత్మకూరు మండల కేంద్రంలో సర్పంచ్ ఎరుకలి సంధ్య అధ్యక్షతన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రఫీ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **పాములపాడు:** పాములపాడు శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు గ్రంథాలయ అధికారి సీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మేకల భాగ్యమ్మ హాజరై వారోత్సవాల్లో విద్యార్థులకు జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్.ఎం. నిజాముద్దీన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ద్రాక్షాయిని బాయ్ హైస్కూల్ లైబ్రేరియన్ రంగారెడ్డి, పాఠకులు వీరన్న పిచ్చిరెడ్డి, గౌడు, ఆనంద్, బీడీసీ నిర్వాహకులు హరికృష్ణ, సుబ్బరాయుడు, విద్యార్థిని విద్యార్థుల పాల్గొన్నారు. **పగిడ్యాల:** ప్రతి విద్యార్థి ప్రతిరోజు గ్రంథాలనుకొచ్చే అలవాటు చేసుకోవాలని జడ్పిటిసి పుల్యాల దివ్య, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న విద్యార్థులకు సూచించారు. సోమవారం 56వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారిని జై మద్దమ్మ అధ్యక్షతన ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి పుల్యాల దివ్య, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలనుకొచ్చి వార్తాపత్రికలను వివిధ పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలన్నారు. వార్తాపత్రికలు పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెంపొందుతుంది అన్నారు. అనంతరం వ్యాసరచన, క్విజ్ పోటీలలో జూనియర్, సీనియర్ విభాగంలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మరో 10 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ రావు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్మకూర్:** ఆత్మకూర్ గ్రంథాలయ శాఖ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. **బేతంచర్ల :** పట్టణంలోని శ్రీ శేషారెడ్డి పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు పలు పోటీలను గ్రంథాలయ అధికారి మధు శేఖరు ఆధ్వర్యంలో నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ అబ్రహం, వ్యాయామ ఉపాధ్యాయులు రంగనాయకులు, నాగమోహన్ చేతుల మీదుగా బహుమ తులు ప్రదానం చేశారు.


విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి దివ్య


ఆళ్లగడ్డ : సిఐని సన్మానిస్తున్న దృశ్యం


రుద్రవరం : విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు